నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం
2-12-2023
పేజీలు 7

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




## రేపు మాజీ సీఎం చంద్రబాబు రాక



**విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబా బునా యు డు ఈ నెల 3న విశాఖకు రాను న్నారు. ఈ మేరకు పార్టీ నేతలకు సమాచారం అందింది. ఆరోజు ప్రత్యేక విమానంలో ఉదయం 10. 30 గంటలకు విశాఖ విమానా శ్రయానికి చేరుకుంటారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా రోడ్డుమార్గంలో సింహాచలం వెళ్లి సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించనున్నారు. పూజలు అనంతరం సింహాచలం నుంచి నేరుగా విమానాశ్రయానికి చేరుకొని తిరుగు ప్రయాణమవుతారు. ఈ మేరకు టీడీపీ నేతలు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో తలమునకలై ఉన్నారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శుక్రవారం పార్టీ ముఖ్య నేతల మిగతా 2లో

## సామాజిక సాధికార బస్సు యాత్రలు విజయవంతం

**-సామాజిక న్యాయం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం-ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి విశేష కృషి**

**త్వరలో విశాఖకు మకాం మారుస్తున్న ముఖ్యమంత్రి -ఈ నెల 15నుంచి ఆడుదాం ఆంధ్ర**

**విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 1 మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లాలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలు విజయవంతం అయ్యాయని విజయనగరం జిల్లా పరిషత్తు చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మద్య శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఉమ్మడి విజయనగరం జిల్లాలో రాజం నియోజకవర్గాన్ని కలుపుకొని ఇప్పటికే ఎనిమిది నియోజకవర్గాల్లో సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలు అపూర్వ స్వాగతం పలికి ప్రతి నియోజకవర్గంలో వేలాదిగా జనాలు తరలివచ్చి మంచి స్పందనను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసిన నియోజకవర్గంలో గల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీ ముఖ్యంగా సోషల్ మీడియా కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరి మాటలకు పరిమితం కాకుండా జగన్ మోహన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో స్వతంత్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా నిజమైన సామాజిక న్యాయాన్ని పాటించి




బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కలిపించి పేదలందరి అభ్యున్నతికే ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ప్రస్తావించారు. ఈ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కనుకనే ప్రజలు నుంచి మంచి స్పందన లభించిందని.. ఈ నెల నుంచి పరిపాలన రాజధానిలో కార్యకలాపాలు మొదలుపెట్టడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డివిశాఖకు తరలి రాబోతున్నారన్నారు. డిసెంబర్ 15వ తారీకు నుంచి సచివాలయం స్థాయిలో జరగబోయే ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మిగతా 2లో

## ఉత్తరాంధ్ర తీరంలో బలపడనున్న అల్పపీడనం

**ఈ నెల 5న తీరం దాటనున్న తుఫాన్**




**విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్ :**రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలు న్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న రోజుల్లో తుఫానుగా బలపడి కోస్తా జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తాయని పలు చోట్ల కుండపోత వానలు పడి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మైచౌంగ్‌గా నామకరణం చేసిన ఈ తుపాను డిసెంబర్ 4 లేదా 5వ తేదీన ఏపీ తీరానికి సమీపంగా వస్తుందని పేర్కొంది. అయితే, ఈ తుపాను ఎక్కడ తీరం దాటుతుందనే దానిపై ప్రస్తుతం క్లారిటీ లేదు. రేపటికల్లా తీరంపై ఓ క్లారిటీకి వచ్చే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. డిసెంబర్ 3-5 తేదీల మధ్య దక్షిణ ఒడియా, ఉత్తరాంధ్ర తీరానికి సమీపంలో ఈ అల్పపీడనం మిగతా 2లో

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి ఉండాలి

**-కోవిడ్ కష్ట కాలంలోనూ అన్ని వర్గాల వారికి ఆర్థిక చేయూత**

**-అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అమలు వర్తింపు-సమస్యలు పరిష్కారానికి**

**గడప గడపకు మన ప్రభుత్వం చక్కని వేదిక-శాసనసభాపతి తమ్మినేని సీతారాం**

**శ్రీకాకుళం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బూర్జ మండలం అయ్యవారి పేట గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరిస్తూ సమస్యలు తెలుసుకొన్నారు. నాలుగున్నర ఏళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకొన్నారు..ప్రజలు విన్నవించిన సమస్యలను అక్కడే ఉన్న అధికారులు ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగిన వైఎస్



జగన్మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలించడం ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న నవరత్న పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రతి మిగతా 2లో

## హార్బర్‌లో మునిగిన బోట్లు తీయాలి

**ఎవరివి వారికే ఇచ్చేయాలి**

**పోర్టు అధికారులను కోరిన బీజేపీ అధ్యక్షుడు మేడపాటి**



**విశాఖపట్నం, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్ :**ఇటీవల ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమై సగం కాలిన, మునిగిపోయిన బోటులను త్వరితగతిన వెలికితీసే ప్రక్రియ చేపట్టాలని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ని బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి కోరారు. పోర్ట్ అథారిటీ అధికారులు సానుకూలంగా స్పందించి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని, త్వరలోనే మునిగిపోయిన బోటులను వెలికితీసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని శుక్రవారం మిగతా 2లో

### ముడుపుల ప్యాకేజీల మత్తులో..

## అక్రమ నిర్మాణదారులకు పత్తాస్!

**భవన నిర్మాణదారులతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది కుమ్మక్కు-జీవీఎంసీ జోన్-5లో అక్రమ అదనపు**

**అంతస్తు నిర్మాణాలకు రూ.ఐదేసి లక్షలట-అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వచ్చినా... తమకేమీ**

**పట్టదంటూ భేఖాతర్-కఠినంగా వ్యవహరించకపోతే.. నగరమంతా అక్రమ ప్లానింగే!**

(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

అవినీతి మత్తులో కూరుకుపోతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తీరు మారడం లేదు. ఓ పక్క భవన నిర్మాణదారులతో కుమ్మక్కై.. అక్రమ భవనాలను ప్రోత్సహిస్తూ.. సాక్ష్యాత్తు జీవీఎంసీ కమిషనర్ కళ్ళకు గంతలు కట్టేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను నియంత్రించేందుకు 'కమిషనర్' ఏర్పాటు చేసిన బృందాలను సైతం 'టౌన్ ప్లానింగ్ యంత్రాంగం' తమ చెప్పుచేతుల్లోకి తీసుకుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే. 80 గజాల్లో నిర్మించుకుంటే.. ఆ భవన నిర్మాణదారుడు పేదోడే. అయితే... అటువంటి వారి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరమున్నా... ఈ నిర్మాణదారులపై తమ ప్రతాపాన్ని చూపిస్తూ వేధింపులకు గురిచేస్తూ వుంటారు. వంద గజాలకు పైగా స్థలంలో నిర్మించే భవన నిర్మాణదారులతో కుమ్మక్కై... అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ.. ముడుపులు మత్తులో కూరుకుపోతుండడం జీవీఎంసీ జోన్-5లో సర్వసాధారణంగా మారిపోయింది. ఓ పక్క 'గ్రేటర్' సభ్యుల వత్తిడితో అవినీతికి ఆజ్యంపోసేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై వివిధ పత్రికల్లో వార్తలు ప్రచురితమైతే ఈ జోన్‌లో వున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందికి పండగే. ఎందుకంటే.. మొదటి తీసు కున్న అవినీతి తాయిలాలకు మరికొంత అద నంగా గుంజొచ్చు అనే యోచనలో వుంటారు తప్ప... ఆ అక్రమ నిర్మాణాలను తొలగించాలనే యోచనే రాదట. ఒక వేళ ఉన్నతాధికారులు వత్తిడితో ఆ మిగతా 2లో



## విశాఖలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



**విశాఖపట్నం, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** విశాఖలో వైసీపీ పశ్చిమ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహి0చిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. పశ్చిమ నియోజకవర్గంలోని నిరుద్యోగులందరికీ ఉద్యోగాల కల్పనే తన లక్ష్యమని ఆనంద్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమానన్ని ప్రారంభించి, అనంతరం వైసీపీ ఉత్తరాంధ్రా జిల్లాల ఇంచార్జి వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆనంద్ ఇక్కడ బాధ్యతలు స్వీకరించాక సంక్షేమం ..అభివృద్ధి ..విద్య.. ఆరోగ్యానికి తన సొంత నిధులు వెచ్చిస్తూ.. ప్రభుత్వం తరపున సాంకేతిక కారణంగా పెన్షన్లు అందని వేల మందికి కూడా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఫెన్షన్ అందజేస్తూ వారి కుటుంబానికి పెద్ద కొడుకుగా నిలుస్తూ నిరంతరం ఒక యోధుడిలా పని చేస్తున్న వ్యక్తి ఆనంద్ అని కొనియాడారు. అందులో భాగంగానే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన దృష్టికి వచ్చిన నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి కంకణం కట్టుకున్నారని, దేశ భవిష్యత్తుకు వెన్నెముక అయిన నిరుద్యోగులకు ఉపాధి

**ఉప్పెనలా తరలివచ్చిన నిరుద్యోగ యువత**

**నిరుద్యోగ యువతకు ఆశా కిరణం ఆడారి ఆనంద్ కుమార్**

**వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి**

చూపించి, వారి జీవితాల్ని వెలుగుల మయం చేయడానికి ఇచ్చిన మాట ప్రకారం అతి కష్టమైనప్పటికీ మాట తప్పకుండా ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని యువతకు ఆశాకిరణంగా మారారని, వివిధ రంగాలకు చెందిన 85 కంపెనీలు మిగతా 2లో

## ఆడారి ఆనంద్ కృషి మరువలేనిది

**8నెలల కష్టం..విశాఖలోని మెగా జాబ్ మేళా**

**ప్రభుత్వ సలహాదారు మిలీనియం శ్రీధర్ రెడ్డి**



**విశాఖపట్నం, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** విశాఖలో శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్) మిలీనియం శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది నెలల పాటు శ్రమించి ఈ జాబ్ మేళా పెట్టడం జరిగిందన్నారు. ఈ మేళాలో ఎంపిక కాకపోయినప్పటికీ నిరాశ చెందాల్సిన అవసరం లేదని మరో నెల రోజుల్లో గోపాలపట్నం ప్రాంతంలో ఇంకో జాబ్ మేళా పెట్టడం జరుగుతుందన్నారు. స్కిల్ డెవలెప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొంది ఉద్యోగం సాధించవచ్చున్నారు. ప్రాంతంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ రావడం ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. సీఎం మిగతా 2లో

## నేవీ డే ప్రదర్శన వాయిదా

**ప్రకటించిన తూర్పు నావికా దళం**

**విశాఖపట్నం, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** నేవీ డే ప్రదర్శన కార్యక్రమం వాయిదా పడిరది. తుపాను ప్రభావంతో ఈ నెల 2, 4వ తేదీల్లో నిర్వహించను న్న నేవీ రిహార్సల్స్‌ను వాయిదా వేసినట్టు తూర్పు నావికా దళ కమాండర్, ఫ్లాగ్ ఆఫీసర్ సరూప్ బెనర్జీ ఓ ప్రకటనలో తెలిపారు. తుపాను ప్రభావంతో పాటు వాతావరణంలో తలెత్తిన మార్పుల కారణంగా ఈ నెల 2వ తేదీన నిర్వహించాల్సి ఉన్న ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను మిగతా 2లో
















# రేపు మాజీ సీఎం చంద్రబాబు రాక

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది.ఇటీవల చంద్రబాబు జైల్లో ఉండగా ఆయన సతీమణి విశాఖకు వచ్చి స్థానిక ఆలయాల్లో పూజలు చేసి మొక్కు కున్న సంగతి తెలిసిందే. ఆ కారణంగానే ఆయన మొక్కులు చెల్లించుకునేందుకే విశాఖకు వస్తున్నట్టు టీడీపీ నేతలు చెబుతున్నారు. ఎయిర్‌పోర్టులోనే పార్టీ నేతలతో సమావేశం కానున్నారని అంటున్నారు. బెయిల్లో ఉన్న కారణంగా పార్టీ కార్యాలయానికి గానీ, మరే ఇతర పార్టీ కార్యక్రమాలకు హాజరు కాకూడదని చెబుతున్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రలు విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు15 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమంలో క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్ ,బ్యాట్మింటన్ పోటీలు మొదటిగా సచివాలయ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, చివరగా రాష్ట్రస్థాయిలో జరుగుతాయన్నారు. వివిధ స్థాయిలో జరగబోయే ఈ ఆటల పోటీలకు మొత్తంగా 12 కోట్ల రూపాయలు నగదును బహుమతి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారుఈ సమావేశంలో పలాస నియోజకవర్గ పరిశీలకు కె.వి సూర్యనారాయణ రాజు (పులి రాజు)గారు పాల్గొన్నారు

# ఉత్తరాంధ్ర తీరంలో బలపడనున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

మరింతగా బలపడుతుందని ఐఎండీ అంచనా వేస్తోంది. ఈ తుపాను భారత ఆగ్నేయ తీరంపై ప్రభావం చూపిస్తుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. కోస్తా, తమిళనాడు, పుదుచ్చేరిల్లో శుక్రవారం నుంచి సోమవారం వరకూ భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ ప్రకటించింది. డిసెంబర్ శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని ఐఎండీ అంచనా వేసింది. అల్పపీడనం కారణంగా కోస్తా ఆంధ్రలో 65.2 మిల్లీమీటర్ల నుంచి 204.4 మిల్లీమీటర్ల వరకూ వర్షపాతం నమోదవ్వొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. మత్స్యకారులు సముద్రంలోకి చేపలవేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. కోస్తా జిల్లాల్లోని రైతులు తమ పంటను కాపాడుకోవాలని సూచించారు.

# అక్రమ నిర్మాణదారులకు పత్తాస్!

(మొదటి పేజీ తరువాయి)

అక్రమ నిర్మాణాలను తొలగించినా... తొలగించిన వారం రోజుల్లో ఆ కన్నాలను పూడ్చే అవకాశం ఈ సిబ్బందే కల్పిస్తారనే వాదన వినిపిస్తోంది. రూ.లక్షల్లో జీతాలు తీసుకుంటున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందికి.. జీతం ద్వారా వచ్చే ఆదాయం కంటే.. అవినీతి మార్గంలో వచ్చే ఆదాయం పదింతలకు పైగా వుంటుందనే జగమెరిగిన సత్యమే. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది... ఆ అక్రమ భవన నిర్మాణదారులతో చెట్టాపట్టాలేసుకుంటూ.. ఆ ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**50వ వార్డు, మాధవధారలో...**

50వ వార్డు పరిధి మాధవధారలోని 48 నెంబర్ బస్సు నిలిపే బస్టాప్ సమీపంలోని రామాలయ వీధిలో భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్నా... టౌన్‌ప్లానింగ్ మాత్రం అవినీతి మత్తులో కూరుకుపోయి.. అటువైపు కన్నెత్తి చూడటం లేదట. సిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండో అంతస్తులకు సంబంధించిన ప్లాన్ తీసుకొని.. అక్రమంగా మరో అదనపు అంతస్తు వేసేశారు. కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ టౌన్ ప్లానింగ్ ఉద్యోగులకు ముడుపులు తీసుకోవడంతో.. అటువైపు కన్నెత్తికూడా చూడడం లేదట. ఒకవేళ చూసినా.. ఎదో తూతూ మంత్రంగా శ్లాబ్‌కు చిన్నపాటి రెండు రంధ్రాలను పెట్టి.. మమ అనిపించాలనే యోచనకు కూడా వచ్చారట. ఇదే అంశం ప్రస్తుతం ఆ ప్రాంత మీడియా సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారినట్టు తెలుస్తోంది.

**ఆ అదనపు శ్లాబ్‌కు రూ.5 లక్షల ముడుపులట!**

50వ వార్డు పరిధి మాధవధారలోని 48 నెంబర్ బస్సు నిలిపే బస్టాప్ సమీపంలోని రామాలయ వీధిలో అక్రమ నిర్మించిన అదనపు అంతస్తుకు అక్షరాలా రూ.5 లక్షలు ఆ భవన నిర్మాణదారుడు చదివించుకున్నాడట. ఈ రూ. ఐదు లక్షల్లో రెండు లక్షలు మేర వార్డులో వున్న 'రాజకీయ'దారుడికి ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. మిగిలిన సొమ్ములు మేకాప్ చేయడానికి టౌన్ ప్లానింగ్ సిబ్బందికి అందజేసినట్టు దావనంలా కొనసాగుతోంది.

**ప్రతి అదనపు శ్లాబ్‌కు రూ.ఐదేసి లక్షలేనట!**

జీవీఎంసీ జోన్-5 పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగినా.. 300 గజాల లోపు అయితే రూ. ఐదేసి లక్షలేనట. అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కైతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఈ జోన్‌లో మాత్రం పండగేనట. నియమ నిబంధనలను తుంగలో తొక్కేసి.. అక్రమ నిర్మాణదారులను ప్రోత్సహిస్తున్న అవినీతి సిబ్బందిపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తారో వేచిచూడాలి.

# హార్బర్‌లో మునిగిన బోట్లు తీయాలి

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం సందర్శిస్తూ అక్కడున్న కొందరు బోటు యజమానులతో చర్చించిన సందర్భంలో వారు మునిగిపోయిన తమ బోటులను తమకే తిరిగి ఇప్పించాల్సిందిగా అభ్యర్ధించారని, ఈ విషయాన్ని కూడా పోర్ట్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళతానని రవీంద్ర మేడపాటి తెలిపారు. అయితే ప్రమాదానికి గురైన బోటులలో పనిచేస్తూ జీవనోపాధిని పొందుతున్న కళాసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10 వేల రూపాయల తక్షణ సహాయం కేవలం 20 మందికి మాత్రమే అందిందని, మిగిలిన వారికి అందడంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అందరికి న్యాయం చేసే విధంగా తనవంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. అదేవిధంగా అక్కడ పనిచేయని సీసీ కెమెరాలను మరియు వీధి దీపాలను మరమ్మత్తులు చేసి త్వరితగతిన వినియోగంలోకి తేవాలని, ఆ ప్రాంతంలో పోలీసు సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల ఉన్న మత్స్యకారులందరికి కూడా భద్రత కల్పించాలని అధికారులను కోరతామని అక్కడికి వచ్చిన బోటు యజమానులకు, కళాసీలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు, కారాల మహేష్, సూరాడ రాజు, డాల్ఫిన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేవీ డే ప్రదర్శన వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

యువతకు ఆశాకిరణంగా మారారని, వివిధ రంగాలకు చెందిన 85 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పశ్చిమ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు ఉప్పెనలా తరలివచ్చారన్నారు. ఈ మేళాకు సుమారు 7వేల హాజరవ్వగా 1256మందికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారన్నారు. డిసెంబర్ 1, 2వ తేదీల్లో రెండ్రోజుల పాటు ఎంవీపీ జూనియర్ కళాశాల (ఆండాలమ్మ కాలేజీ), ఆల్వార్ పాలిటెక్నిక్, జింక్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను శుక్రవారం ప్రారంభించారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు ఆడారి ఈ మేళా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. విశాఖ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం తరఫున ఇలాంటి మేళాలు ఏర్పాటు చేయాలని సుబ్బారెడ్డి సూచించారు. ఈ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను ఆనంద్ కుమార్ తో కలిసి ఆయన అందజేశారు. ఈ నెల 8వ తేదీ నాటికి, ఈ నెల 4న నిర్వహించాల్సి ఉన్న నేవల్ ఆపరేషనల్ డిస్‌ప్లే ఫైనల్

డెమోను ఈ నెల 10వ తేదీ నాటికి వాయిదా వేసినట్టు స్పష్టం చేశారు. ఈ మేరకు పాస్‌లున్న వారంతా విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ఇదిలా ఉంటే వాతావరణంలో మార్పుల కారణంగా నేవీ డే ఉత్సవాలు వాయిదా పడడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి అని నేవీ అధికారులు చెబుతున్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయానికి ముఖ్యమంత్రి రూ.20 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని ఆయా సమస్యలను పరిష్కరించాలనే సీఎం చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.ఏ ఇంటికెళ్ళిన సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలంతా ఆనందోత్సాహాలతో స్వాగతం పలుకుతున్నారన్నారు. రోడ్లు, డ్రైన్లు వంటి సమస్యలు విషయంలో పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో దళారులకు అవకాశాలు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అర్హతగల లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేరేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనను ప్రవేశపెట్టారన్నారు.రైతులకు రైతు భరోసా కేంద్రాలు ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో సర్కారీ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలోనూ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతోందని తద్వారా పేద ప్రజలందరికీ నాణ్యమైన సత్వర వైద్యం అందించాలనేది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉద్దేశ్యం అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి మార్గంలో పయనించాలంటే జగన్మోహన్ రెడ్డి పాలన ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు టిట్కో డైరెక్టర్ కండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు కరణం కృష్ణం నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మండల సచివాలయాల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు పి ఎ సి ఎస్ అధ్యక్షులు బాగాది నారాయణ మూర్తి, మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షులు సురపు ఉదయ్ కుమార్ స్థానిక సర్పంచ్ ఇప్పిలి సిమ్మమ్మ, ఎక్స్ సర్పంచ్ మామిడి శ్రీరాములు,ఉప సర్పంచ్ రామి నాయుడు,గార రాంబాబు, యువజన పార్టీ అధ్యక్షులు శ్రీను, ఇప్పిలి నర్సింహ మూర్తి మరియు వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# విశాఖలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



(మొదటి పేజీ తరువాయి)

ఈ జాబ్ మేళాలో పశ్చిమ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు ఉప్పెనలా తరలివచ్చారన్నారు. ఈ మేళాకు సుమారు 7వేల హాజరవ్వగా 1256మందికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారన్నారు. డిసెంబర్ 1, 2వ తేదీల్లో రెండ్రోజుల పాటు ఎంవీపీ జూనియర్ కళాశాల (ఆండాలమ్మ కాలేజీ), ఆల్వార్ పాలిటెక్నిక్, జింక్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను శుక్రవారం ప్రారంభించారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు ఆడారి ఈ మేళా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. విశాఖ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం తరఫున ఇలాంటి మేళాలు ఏర్పాటు చేయాలని సుబ్బారెడ్డి సూచించారు. ఈ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను ఆనంద్ కుమార్ తో కలిసి ఆయన అందజేశారు.







# ఆడారి ఆనంద్ కృషి మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)

జగన్ సారధ్యంలో నాలుగున్నరేళ్లుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ప్రజల సమస్యలు గుర్తిస్తూ పరిష్కారానికి తండ్రికి తగ్గ తనయుడిగా ఆడారి ఆనంద్ కుమార్ తన వంతు కృషి చేస్తున్నారన్నారు. అందరి సహకారంతో విశాఖ వెస్ట్ లో డిసెంబర్,1, 2వ తేదీల్లో 80 కంపెనీలు పాల్గొనే విధ0గా మేళా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆయా రంగాల్లో స్థిరపడాలని ఆకాక్షించారు. అదే విధంగా ప్లేస్ మెంట్ పొందని నిరుద్యోగులు ఎవరూ నిరుత్సాహపడకూడదని, అటువంటి వారికి మరొక ప్రయత్నం చేసి ఆనంద్ కుమార్ తన సొంత ఖర్చుతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరో జాబ్ మేళా ఏర్పాటుకు కృషి చేస్తారని చెప్పారు.

**సీడాప్ ద్వారా..**

సీడాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ కాలేజీల్లో 67 కోర్సులు నిర్వహించడం జరుగుతుందని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది 1162 మంది శిక్షణ పొందితే 1110 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారని, ప్రస్తుతం ఇంకా ఈ కోర్సుల్లో 1676 మంది శిక్షణ పొందుతున్నారని, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డీడీయూ జీకేవై)లో దేశంలో తొలి ఐదు రాష్ట్రాల్లో ఏపీ 3వ స్థానంలో ఉండగా, ప్లేస్ మెంట్ లో రెండో స్థానం సాధించడం కూడా హర్షణీయమన్నారు. దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 1, 24868మంది శిక్షణ పొందితే 90221మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారన్నారు. ఇక ఏపీ ఎస్ఎస్డీసీ ద్వారా ఏడాది 230 జాబ్ మేళాలు నిర్వహించగా 17,692 మంది హాజరైతే 90 శాతం మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. అదే విధంగా 82రంగాల్లో 25950 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. వీటిలో 2529 మందికి శిక్షణ ఇవ్వగా 255 మంది అయా రంగాల్లో ఉద్యోగాలు పొందారని శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్ కలల స్వరాజ్యమైన స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సాధించి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆయా పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాలతో పాటు నియోజకవర్గాల వారీ స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇండస్ట్రియల్ కి అనుకూలంగా ప్రభుత్వ పరంగా కాకుండా ప్రైవేట్ రంగాల్లో స్థిరపడేందుకు అన్ని రకాల శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వివరించారు. 50కంపెనీలతో ఈ జాబ్ మేళాను నిర్వహించాలని భావించినప్పటికీ వివిధ పరిశ్రమలు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరచిగా సుమారు 90 కంపెనీలతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు ఆన్లైన్ ద్వారా సుమారు 7వేల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. నిరుద్యోగ సమస్యను అరికట్టడానికి ఏడాది కాలంలో సీఎం జగన్ చొరవతో 230జాబ్ మేళాలు పెట్టడం జరిగిందన్నారు. శనివారం కూడా కొనసాగే ఈ జాబ్ ఫెయిర్ కు సంబంధించి మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లలో 90008 18467, 90009 38467 సంప్రదించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పార్టీ పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్ ఎస్ఏ రెహమాన్, నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జులు, మండల క్లస్టర్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సాధారణ దిగుబడి తెలుసుకునే ప్రక్రియలో భాగంగా శుక్రవారం సింగనబంద రైతు భరోసా



భీమునిపట్నం రూరల్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ : భీమిలి మండలంలో సాధారణ దిగుబడి తెలుసుకునే ప్రక్రియలో భాగంగా శుక్రవారం సింగనబంద రైతు భరోసా కేంద్రం పరిధిలో ఉన్న నారాయణ రాజు పేట గ్రామంలో ఇన్సూరెన్స్ కంపెనీ కో అబ్జర్వర్,వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్ గారు,భీమిలి మండల వ్యవసాయ అధికారి బి. శివకోమలి సమక్షంలో ఆర్ బి కె సిబ్బంది ఎల్. హరీష్,బి . రమేష్, ఎమ్. టి యు 1121 వరి రకంలో పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది.అనంతరం రానున్న మూడు, నాలుగు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పంట కోత పూర్తి అయిన రైతులందరూ కుప్పలుగా పెట్టి భద్రపరచుకోవాలని లేదా నూర్పు చేసి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతంలో భద్రపరచుకోవాలని భీమిలి ఎ డి ఎ బి .విజయ్ ప్రసాద్ తెలిపారు.కోత పూర్తి అవ్వని వరి రైతులకు తుఫాను ప్రభావం తగ్గేవరకు వరి కోతలు వాయిదా వేసుకోవాలని భీమిలి డివిజన్ పరిధిలో ఉన్న భీమిలి,పద్మనాభం,ఆనందపురం రైతులందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎ డి ఎ విజయ్ ప్రసాద్ సూచించారు.

# 3నతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు వారికి ఘన స్వాగతం పలుకుదాం




భీమునిపట్నం, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ : భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మూడో తారీకు ఆదివారం నాడు విశాఖ విచ్చేసి శ్రీ వరహాల లక్ష్మీ నరసింహ స్వామి (సింహాచలం) దేవాలయ దర్శనానికి విచ్చేస్తున్న సందర్భంగా వారి పర్యటన విజయవంతం చేయటానికి పార్టీ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించి ప్రణాళిక రూపకల్పన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు, భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమినలీలావతి, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొల్లు లక్ష్మణరావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సభ్యులు వానపల్లి సత్య, విశాఖ పార్ల మెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సరగడ అప్పారావు, సెక్రెటరీ సోడిపిల్లి నారా యణరావు, నాగోతి సూర్య ప్రకాష్,పులమరశెట్టి నాగేశ్వరరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, మోటూరి కనకరత్నం, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, బుద్దల వెంకటేశ్వరరావు, నియోజ కవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కారి అప్పారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గుండు చిన్నబాబు, ఉపాధ్యక్షులు కంటుబోతు ఎర్రి నాయుడు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దంతులూరి సిద్ధార్థ వర్మ, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్య క్షులు కంటుబోతు సుమంత్ నాయుడు, గరికిన శ్రీనివాసరావు, రెండో వార్డు ప్రధాన కార్యదర్శి పిట్ట వెంకట్రావు, రెండో వార్డ్ తెలుగు యువత అధ్యక్షులు కన కల అప్పలనాయుడు తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ



భీమునిపట్నం, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం, విశాఖ జిల్లా ఐ.సి.టి. సి. ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థిని, విద్యార్థులు , లెక్చరర్స్ పి హెచ్ ఎస్ సూపరెంటెంట్ డా. పణి కుమార్, వైద్యులు ప్రదీప్, పూర్ణిమ, గోవిందరావు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మైలపల్లి లక్ష్మణ రావు, ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు గుండా స్థానిక గంటస్తంభం వద్ద మానవహారం నిర్వహించారు అనంతరం బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు .

# ఎయిడ్స్ బాధితుల పట్ల ప్రేమాభిమానాలు చూపాలి బీజేపి కన్వీనర్ నరసింగరావు




గాజువాక, డిసెంబర్ 2 మేజర్‌న్యూస్:ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంద ర్భంగా గాజువాక అఫీషియల్ కోలనీలో డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహమ్మారి ఎయిడ్స్ ను ప్రపంచం నుంచి పారద్రోలాలని పిలుపునిచ్చారు.ఈ వ్యాధితో బాధపడుతున్న వారిపట్ల ప్రేమాభిమానాలు చూపాలని అప్పుడే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపినట్లు అవుతుంది అన్నారు.బాధిత పిల్లలను అక్కున చేర్చుకొని వారి ఆలనా పాలనా చూస్తున్న డిజైర్ సొసైటీ సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేశారు.సొసైటీ సేవలను గుర్తించిన ఎన్ఆర్ఐ గొందేశి సుధీర్ రెడ్డి రూ.25 వేల చెక్కును అందజేశారు.కార్యక్రమంలో జోనల్ ఏఎంఒహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్,స్థానిక నాయకులు సీరట్ల వాసు,ఎస్వికె పరశురాం,నాగేశ్వరరావు,డిజైర్ సొసైటీ గాజువాక ఇంచార్జ్ పి లక్ష్మణ,త్రివేణి,శివమ్,ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఎస్ రజనీ , కరణం వెంకట్రావు , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం జగ్గు సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు.

# సంగీవలస ఎన్. ర్. ఐ కాలేజీలో ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవం




తగరపువలస డిసెంబర్ 1 మేజర్ న్యూస్. స్థానిక సంగీవలస ఎన్. ర్. ఐ కళాశాల లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని అనిల్ నిరుకొండ దంత వైద్య కళాశాల ప్రజా దంత వైద్య విభాగం జాతీయ సేవా పథకం పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎయిడ్స్ కీ ప్ర పంచ అవగాహనా చిహ్నం అయ్యిన రెడ్ రిబ్బన్లు తో అవగాహన కల్పించారు. భీమిలి పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. రమేష్ మరియు ఇతర సి బ్బందికి ఈ రిబ్బన్లు పెట్టడం జరిగింది.భీమిలి లో అవగాహనా ర్యాలీ నిర్వ హించ డం జరిగింది.తదుపరి ఎన్. ర్. ఐ కళాశాల డ్రైవర్లకు ఎయిడ్స్ పై అపోహలు పై అవగాహనా కల్పించటం జరిగింది.ఎయిడ్స్ నియంత్రణ కు ప్రవర్తన మార్పు కమ్యూనికేషన్ అవసరం అని కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఎల్. వంశీ కృష్ణ రెడ్డి ఒక సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా. అనిల్, జాతీయ సేవా పథకం అధికారి డా. శివకుమార్ మరియు డా. అవినాష్ పాలొగొన్నారు.

### జీవీఎంసీ 2వ వార్డులో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన

# “భారత్ సంకల్ప యాత్ర



తగరపువలస డిసెంబర్ 1 మేజర్ న్యూస్ జీవిఎంసీ 2వ వార్డు లో భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి హాజరైనారు.భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ద్వారా దేశంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాల పైన, ఇతర దేశాలతో పోటీ పడుతున్నటువంటి టెక్నాలజీ, స్వచ్ భారత్ ద్వారా అన్ని రాష్ట్రాల్లో జరుగుతున్న పురోగతిని స్క్రీన్ ద్వారా వీడియో చూపిస్తూ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ జీరు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, వైద్య విభాగ అధ్యక్షుడు జగన్నాథ ఎల్లాజీ, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వుడికిల శ్రీరామ్ మూర్తి, సీనియర్ నాయకులు చెట్ల నర్సి, సీనియర్ నాయకులు చిల్లా గణేష్ రెడ్డి, సంతపేట యూత్ శరగడ బుజ్జి తదితరులు పాల్గొన్నారు .

# దొడ్డిదారిన కొండ గ్రావెల్ తరలింపు



భీమునిపట్నం, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ : అధికారుల నిర్లక్ష్యమా..? రాజకీయ నాయకుల వత్తిల్లా..? ఎందుకు తవ్విన కొండ గ్రావెల్ తరలింపుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అధికారులను ప్రశ్నించారు. భీమిలి జోన్ 3వ వార్డు గొల్లలపాలెం ఏరియా కస్తూరిభా బాలికల పాఠశాలను ఆనుకొని సర్వే నెంబర్ 87 లో 2ఎకరాలు కొండను కళ్యాణమండపానికి, సర్వే నెంబర్ 73లో ఒక స్వామీజి ఆశ్రమం కోసం 15 ఎకరాలు కొండను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని గంటా నూకరాజు చెప్పారు. కొండను తవ్వగా వచ్చిన అతి విలువైన రెడ్ గ్రావెల్ ఎక్కడకు పోతుందో కనీసం అధికారులకు అయినా తెలుసా..? అని గంటా నూకరాజు ప్రశ్నించారు. ఇదంతా ప్రజాధనం కాదా.. ఇంత నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరించడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా అవసరం కోసం కళ్యాణ మండపం నిర్మించాడాన్ని నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కానీ ప్రజా ధనాన్ని వృధా చేసేవిధంగా అధికారుల నిర్లక్ష్యం సరైనది కాదని అన్నారు. అదేవిదంగా స్వామీజీ కోసం కేటాయించిన కొండపై ఎటువంటి తవ్వకాలు జరుగుతున్నాయి, ఎంతవరకు మట్టి తవ్వుతున్నారు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా, తవ్విన రెడ్ గ్రావెల్ ఎక్కడ పోస్తున్నారు, ఎక్కడకు తరలిపోతుంది, ఎవరు దాని వెనుక ఉన్నారు వంటి ఆలోచన పర్యవేక్షణ అధికారులకు లేదా? అని అడిగారు. నిద్రపోతున్న అధికార యంత్రాంగం కళ్ళు తెరవాలని, ఏమి జరుగుతుందో కళ్ళు తెరిచి చూడాలని అన్నారు. ఉన్నతమైన బాధ్యతాయుత ఉద్యోగంలో ఉండి ప్రజా ధనం పక్కత్రోవ పెడితే కాపాడవలసిన బాధ్యత ఉందన్న సంగతి మర్చిపోకూడదని అన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ ఆస్తులపై జరుగుతున్న పనుల విషయంలో పర్యవేక్షణ చేయాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు.

# 20 నుండి సమ్మెకు సిద్దమైన ఎస్.ఎస్.ఎ. కాంట్రాక్టు ఉద్యోగులు



పద్మనాభం, డిసెంబర్1,మేజర్ న్యూస్: సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 20 వతేదీ నుండి నిరవదిక సమ్మె చేస్తున్నట్లు శుక్రవారం ఎం.ఇ.ఓ. కు కాంట్రాక్టు ఉద్యోగులు వినత పత్రం అందజేసారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వేతనాలు పెంచాలని, పదవీ విరమణ వయస్సు 62 కి పెంచాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పలు డిమాండ్లుపైన వారు వినత పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కొండమ్మ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని , పి ఆర్.సి అమ లు చేయకుండా నెలలు తరబడి వేతనాలు విడుదల చేయలేదని ఆమె ఆరో పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై అవగాహన

**ఆనందపురం. డిసెంబర్ 1. మేజర్ న్యూస్:** మండలంలోని పాలవలస, పంద లపాక పంచాయతీల్లో శుక్రవారం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని బిజెపి నాయ కులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సచివాలయ కార్యదర్శి ప్రతాప్ ద్వారా వివిధ కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పథకాల ప్రాధాన్యతతో పాటు అవి ఎంతవరకు ఉపయోగపడుతున్నాయోనని లబ్ధిదారులతో మాట్లాడించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగోతు అచ్చయ్యమ్మ, బిజెపి నాయకులు ఉప్పాడ అప్పారావు, ప్రసాదరావు పట్నాయక్, కంటు భుక్త రామానాయుడు, బండారు అనిల్, మీసాల రాము నాయుడు, ఏలూరి ధర్మావతి, దుక్క వెంకటరావు , కోరాడ శంకరరావు, ఆరోగ్య సహాయకుడు గండ్రేటి రమణా రమేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

